Australian Government
Department of Social Services

# అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం

# (Human Trafficking and Slavery)

## అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం ఆస్ట్రేలియాలో తీవ్రమైన నేరాలు.

అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం చట్టవ్యతిరేకమైనవి.

ఈ నేరాలు చేసిన వ్యక్తి పురుషుడైనా లేదా స్త్రీ అయినా, జైలుకు పంపవచ్చు.

| |
|---|
| మీరు లేదా మీకు తెలిసిన వారు ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్లయితే **000**కు *కాల్ చేయండి.*<br>ఆస్ట్రేలియాలో పోలీసులు సురక్షితం మరియు వారిని విశ్వసించవచ్చు.<br>ఒకవేళ మీకు ఉచిత దుబాషీ( తర్జుమా చేసే వ్యక్తి) కాల్ అవసరం అయితే **131 450** *కు కాల్ చేయండి.* |

## ఆస్ట్రేలియా ప్రభుత్వం (Australian Government) ఎటువంటి పరిస్థితుల్లోనూ అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం సహించదు.

మరో వ్యక్తి లాభం కొరకు దోపిడి పరిస్థితుల్లోని వ్యక్తులను బలవంతం చేసినప్పుడు అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం చోటు చేసుకుంటుంది. ఇది పురుషులు, మహిళలు మరియు పిల్లలకు జరగవచ్చు. అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వంలో ఇవి ఉండవచ్చు:

- ఆతిధ్యం, నిర్మాణం, అటవీ, గనులు  లేదా వ్యవసాయం వంటి రంగాల్లో బానిసత్వం, దాస్యం లేదా బలవంతంగా పనిచేయించుకోవడం, అదేవిధంగా సన్నిహిత  సంబంధ బాంధవ్యాలను కలిగి ఉండటం;
- ఋణ బానిసత్వం;
- లైంగిక దోపిడి;
- బలవంతపు వివాహం; లేదా
- అవయవాలను తొలగించడం కొరకు అక్రమ రవాణా

## అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం అనేవి దాగి ఉన్న నేరాలు.

అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం అనేవి కనిపెట్టడానికి  కష్టంగా ఉండే నేరాలు. వారిని పీడించే వ్యక్తులు ప్రతీకారం తీర్చుకుంటారని లేదా తమ వలస స్థితిని కోల్పోతాం అనే భయంతో ప్రజలు సాయం కోరకపోవచ్చు.

ఒక వ్యక్తి ఈ క్రింది  పరిస్థితుల్లో ఉన్నట్లయితే, ఆ వ్యక్తి అక్రమ రవాణా చేయబడిన దానికి సూచికగా చెప్పవచ్చు:

- నిర్బంధించడం, బెదిరించడం లేదా పని చేయడానికి బలవంతం చేయడం;
- పని పరిస్థితులు దారుణంగా ఉండటం;
- చెల్లింపు చేయకపోవడం లేదా తమ యజమాని లేదా తృతీయపక్షానికి పెద్దమొత్తంలో రుణాన్ని తిరిగి చెల్లిస్తున్నట్లుగా కనిపించడం; లేదా
- వారి పాస్‌పోర్ట్ లేదా ఇతర వ్యక్తిగత డాక్యుమెంట్‌లు తృతీయపక్షం వద్ద ఉండటం, మరియు వారు కోరుకున్నప్పుడు ఈ డాక్యుమెంట్‌లను పొందలేకపోవడం.

## మీరు, లేదా మీకు తెలిసిన ఎవరైనా ప్రమాదంలో ఉన్నారా?

ఒకవేళ మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా అక్రమ రవాణా లేదా కట్టుబానిసత్వం చేస్తున్నా లేదా ఆ ప్రమాదంలో ఉన్నట్లయితే, మీరు సాయం కొరకు ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీస్**(Australian Federal Police)** (AFP)ని **131 237** (131AFP) ద్వారా లేదా **ఎఎఫ్‌టి(AFP)** వెబ్‌సైట్ **www.afp.gov.au**ని సంప్రదించవచ్చు. **ఎఎఫ్‌టి(AFP)**మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది, సాయం అందిస్తుంది మరియు బస, ఆర్థిక మద్దతు, కౌన్సిలింగ్ మరియు చట్టపరమైన ఇమిగ్రేషన్ సలహా కొరకు ఇతర సర్వీస్‌లకు మిమ్మల్ని రెఫర్ చేస్తుంది.

అక్రమ రవాణా చేయబడ్డ వ్యక్తులకు మద్దతు కార్యక్రమం**(Support for Trafficked People Program)** అనేది ప్రభుత్వం ద్వారా నిధులు అందించబడే కార్యక్రమం, అక్రమ రవాణా లేదా బానిసత్వ బాధితులైన ప్రజలకు సాయం అందించడానికి ఆస్ట్రేలియన్ రెడ్ క్రాస్(Australian Red Cross) ద్వారా అందించబడుతోంది.

## సాయం అందించడానికి ఆస్ట్రేలియాలో ఇతర సర్వీస్‌లు ఉన్నాయి.

**1800RESPECT**  ఆస్ట్రేలియా జాతీయ లైంగిక దాడి, కుటుంబ మరియు గృహ హింస కౌన్సిలింగ్ సర్వీస్ (Australia's national sexual assault, family and domestic violence counselling service).ఇది ఉచిత, గోప్యమైన టెలిఫోన్ మరియు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ మరియు సమాచారాన్ని అందిస్తుంది. కౌన్సిలర్‌లు మీరు చెప్పేది వింటారు, ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు మరియు మీ స్థానిక ప్రాంతంలో ఉండే ఇతర మద్దతు సేవలకు  మిమ్మల్ని రెఫర్ చేస్తారు.

**1800 737 732**కు కాల్ చేయండి లేదా **1800RESPECT** వెబ్‌సైట్ **www.1800RESPECT.org.au**కు వెళ్లండి.

## మీకు దుబాషీ కావాలా?

ఉచితంగా అనువాదం మరియు దుబాషీ సేవలు-టిఐఎస్ **(Translating and Interpreting Service—TIS)** పొందడం కొరకు **131 450** కు కాల్ చేయండి. ఇతర సర్వీసులతో కమ్యూనికేట్ చేయడానికి టిఐఎస్ (TIS) మీకు సాయపడగలదు. టిఐఎస్ (TIS) కౌన్సిలింగ్ అందించదు. అన్ని కాల్స్ ఉచితం మరియు గోప్యమైనవి.

## ఆస్ట్రేలియాలో మానవ అక్రమ రవాణా మరియు కట్టుబానిసత్వంపై తదుపరి సమాచారం:

అక్రమ రవాణా చేయబడ్డ వ్యక్తులకు మద్దతు కార్యక్రమం(Support for Trafficked People Program)పై మరింత సమాచారం కొరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ సర్వీస్(Department of Social Services) వెబ్‌సైట్ **www.dss.gov.au** లేదా ఆస్ట్రేలియన్ రెడ్ క్రాస్(Australian Red Cross) వెబ్‌సైట్ **www.redcross.org.au**కు వెళ్లండి. మీరు **national_stpp@redcross.org.au** ద్వారా ఆస్ట్రేలియన్ రెడ్ క్రాస్(Australian Red Cross)కు కూడా ఇమెయిల్ పంపవచ్చు.

మానవ అక్రమరవాణా మరియు కట్టుబానిసత్వం గురించి మరింత సమాచారం కొరకు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ అఫైర్స్(Department of Home Affairs) యొక్క వెబ్‌సైట్**www.homeaffairs.gov.au**కు లేదా ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీస్(Australian Federal Police) వెబ్‌సైట్ **www.afp.gov.au**కు వెళ్లండి మరియు “మానవ అక్రమ రవాణా” కొరకు వెతకండి.